# భారత్ పాలెస్టీన్ ల మధ్య మొదటి విడత ఫారిన్ ఆఫీస్ సంప్రదింపులు

మే 4, 2015

భారత్ పాలెస్టీన్ ల మధ్య మొదటి విడత ఫారిన్ ఆఫీస్ సంప్రదింపులు మే 4, 2015 న రామల్లాహ్ లో జరిగినవి. పాలెస్టీన్ డెలిగేషన్ కు పాలెస్టీన్ విదేశాంగ శాఖ లో మంత్రికి ఆసియా, ఆఫ్రికా మరియు ఆస్ట్రేలియా వ్యవహారాల పై సహాయకుడు, అంబాసిడర్ మజెన షామియా నేతృత్వం వహించగా, భారత డెలిగేషన్ కు విదేశాంగ శాఖలో సంయుక్త కార్యదర్శి (వెస్ట్ ఆసియా మరియు నార్త్ ఆఫ్రికా), అంబాసిడర్ సందీప్ కుమార్ నేతృత్వం వహించారు.

ద్వైపాక్షిక బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లటానికి గాను, సంబంధాలలోని అన్నీ అంశాలను సమీక్షించటంతో పాటు, ఎదురవుతున్న సవాళ్ళను గుర్తించటము మరియు యంత్రాంగాలను వ్యూహాత్మకం చేయడం జరిగింది. పాలెస్టీన్ అంశానికి భారత్ నిరంతర మద్దతు, మిడిల్ ఈస్ట్ శాంతి ప్రక్రియ లో నూతన పరిణామాలు, తీవ్రవాదము పై పోరు మరియు ఐక్య రాజ్య సమితి భద్రత మండలి సంస్కరణలు వంటి అంశాలతో పాటు అనేక ప్రాంతీయ మరియు బహుపాక్షిక అంశాలపై ఈ సమావేశము చర్చించింది. ఈ సందర్భముగా పాలెస్టీన్ పక్షము, ఐక్య రాజ్య సమితి భద్రత మండలి శాశ్వత సభ్యత్వము కొరకు భారత్ చేస్తున్న ప్రయత్నాలకు మరియు పెట్టుకొన్న ఆశలకు తమ మద్దతు తెలిపింది.

న్యూ ఢిల్లీ
మే 4, 2015